నిరుద్యోగులకు ఉచిత నైపుణ్య శిక్షణ

బన్సీలాల్‌పేట్, మార్చి 31 : పరీక్షలు రాసి, వేసవి సెలవుల్లో ఉన్న విద్యార్థులు, నిరుద్యోగులకు సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఉచిత నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఎస్. నరసింహమూర్తి తెలిపారు. ముషీరాబాద్ చౌరస్తా సమీపంలో, భోలక్ పూర్ వద్ద ఉన్న తమ శిక్షణ కేంద్రంలో 30 రోజుల పాటు ఇచ్చే శిక్షణలో ఏసీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, ఎయిర్ కూలర్, గీజర్ ల రిపేరింగ్ నేర్పిస్తామని, 15 రోజులపాటు హోమ్ క్లీనింగ్ కోర్సు గురించి శిక్షణ ఇచ్చి, అనంతరం సర్టిఫికెట్ కూడా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వయో పరిమితి లేదని, ఆసక్తి గల వారు ఎవరైనా చేరవచ్చని ఆయన అన్నారు. పరీక్షలు రాసి వేసవి సెలవులు ఉన్న విద్యార్థులు ఈ శిక్షణకు హాజరై సమయం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు ఎం.శ్రీనివాస్ నంబర్ 81068 87523 లో సంప్రదించాలని ఆయన కోరారు.

క్యాండిల్ ర్యాలీకి అనుమతివ్వాలి

బొల్లారం, మార్చి 31:పాస్టర్ ప్రవీణ్ పగడాల ఇటీవల రాజమండ్రి ప్రాంతంలో అనుమానాస్పదంగా మృతి చెందిన నేపథ్యంలో కంటోన్మెంట్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీతో సంతాపం తెలిపేందుకు కంటోన్మెంట్ క్రైస్తవ ఫెలోషిప్ నిర్ణయం చేసింది. ఏప్రిల్ 5వ తేదీని సాయంత్రం తిరుమలగిరి లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించేందుకు అనుమతిని ఇవ్వాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ జూలియస్ సంతు,జనరల్ సెక్రటరీ మనోహర్, పాస్టర్ మత్యూశ్, పాస్టర్ రత్నం, పాస్టర్ చార్లెస్, పాస్టర్ శేఖర్, వరుణ్ రీఛర్డ్, మహేశ్,రాకేశ్, జీవతర్నం, సాల్మోన్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ సభ్యుడు ఎన్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

4న శ్రీ అభయ గణపతి విగ్రహ ప్రతిష్ఠ

ముషీరాబాద్, మార్చి 31: త్యాగరాయ గానసభ ప్రాంగణంలో ఏప్రిల్ 4న శ్రీ అభయ గణపతి విగ్రహ ప్రతిష్ఠ జరుపనున్నట్లు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ సూచన మేరకు శృంగేరి పండితుల సమక్షంలో ఏప్రిల్ 4వ తేదీన విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్నట్లు చెప్పారు. అతి అరుదైన కృష్ణ శిలతో నిర్మితమైన రెండున్నర అడుగుల అభయ గణపతి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ జరుగుతుందని వివరించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి, కిమ్స్ హాస్పిటల్స్ ఫౌండర్ చైర్మన్ బొల్లినేని కృష్ణయ్య, రచయిత పురాణపండ శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

బండమైసమ్మనగర్ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, మార్చి 31 : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బండమైసమ్మ నగర్ బస్తీ కమిటీ ఆధ్వర్యంలో చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు చలివేంద్రాలను విరివిగా ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీర్చాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కవాడిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, నాయకులు కల్వ గోపి, సాయికృష్ణ, సంతోష్, రమణ, అభి, మేకల శ్రీనివాస్‌యాదవ్, రాజేశ్, శివ, మహేశ్, సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తలసానిని కలిసిన నాయకులు

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను లష్కర్ జిల్లా సాధన సమితి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, శైలందర్, సునీల్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, అశోక్‌చారి, రవీందర్ సాగర్లు తదితరులు ఉన్నారు.

– సికింద్రాబాద్, మార్చి 31

సత్యసాయిసేవా సమితి ట్రస్టు ఆధ్వర్యంలో న్యూ బోయిన్పల్లి బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ లక్ష్మీనారాయణరెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది వేసవిలో బాటసారులు, వాహన దారుల దాహార్తిని తీర్చేందుకు సత్యసాయి సేవ సమితి తాగునీటిని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ట్రస్ట్ నిర్వాహకులు రాఘవరెడ్డి. కృష్ణమోహన్. జి.వి.ఎస్ ప్రకాశ్, గడ్డం నార్సింగ్‌యాదవ్. బ్రిగేడియర్ మోహన్‌రావు. అర్జున్‌రావు పాల్గొన్నారు.

– బొల్లారం, మార్చి 31

జెక్ కాలనీ ఫెడరేషన్ ఆవిర్భావ వేడుకలు

అమీర్పేట్ మార్చి 31: సమైక్య కృషితోనే సమస్యల పరిష్కారం సాధ్యమని బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం పాలకమండలి మాజీ సభ్యులు, గ్రీన్ సిటీ ఎస్టేట్స్ అధినేత కొండ్రాజు సుబ్బరాజు అన్నారు. సనత్ నగర్ జెక్ కాలనీ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఫెడరేషన్ అధ్యక్షుడులు డాక్టర్ మల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డి.ఆర్.ఎస్. చందు ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అలరించాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొండ్రాజు సుబ్బరాజు మాట్లాడుతూ.. కాలనీ సమస్యల పరిష్కారంతో పాటు పండుగలు పర్వదినాలను కాలనీ వాసులంతా కలిసి సామూహికంగా జరుపుకోవడంతో పాటు కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కూడా అంతే సమైక్యంగా బాధ్యతలు నిర్వహిస్తున్న జెక్ కాలనీకి గ్రేటర్ పరిధిలో చక్కటి కమ్యూనిటీగా పేరుందన్నారు. ఈ వేడుకల్లో భాగంగా కాలనీ సమస్యల పరిష్కారంలో తమ వంతు తోడ్పాటు అందించిన వివిధ విభాగాలకు చెందిన అధికారులను ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. ప్రతిభ చాటిన చిన్నారులకు కాలనీ ప్రతినిధులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెక్ కాలనీ ఫెడరేషన్ ప్రతినిధులు వెంకట్ సోమ, సురేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలో ప్రతిభ చాటిన చిన్నారులకు బహుమతులు అందజేసిన ఫెడరేషన్ ప్రతినిధులు

ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణం

మల్లికార్జున స్వామి పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్‌రాజు

బన్సీలాల్ పేట్, మార్చి 31 : భోలక్ పూర్‌లోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఉగాది సందర్భంగా స్వామివారికి 51 కలశాలతో అభిషేకం, పసుపుతో ఆలంకరణ, ఒగ్గు పూజారులతో పాలు పట్టుట, గంగా తెప్ప, పెద్ద పట్నం, శివశక్తుల అగ్నిగుండం ప్రవేశం, ఎల్లమ్మ బోనం సమర్పణ నిర్వహించారు.ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. నర్సింగ్‌రావు, వాణి, స్వామి, రేణుక దంపతుల చేతుల మీదుగా కల్యాణం జరిగింది. ఆలయ ఈవో జ్యోతి పర్యవేక్షణలో జరిగిన ఉత్సవాలలో మాజీ కార్పొరేటర్ ఏసురి సావిత్రి, బీఆర్ఎస్. డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, ఏసూరి మహేశ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరాములు, సభ్యులు నాగలక్ష్మి, వెంకటబాబు, లక్ష్మీనారాయణ, లక్ష్మి, అన్నదాత బాలయ్య పాల్గొన్నారు.

సనాతన ధర్మంపై చిన్నారుల్లో అవగాహన పెంచాలి

జేడీ లక్ష్మీనారాయణతో మాట్లాడుతున్న బాలుడు

అమీర్పేట్ మార్చి 31 : సనాతన ధర్మం, సంప్రదాయ విలువల పట్ల చిన్నారుల్లో అవగాహన పెంచాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. ఆ దిశగా సనాతన ధర్మ బాల సంస్కరణ సమితి చేపడుతున్న కృషి ప్రశంసనీయమని ఆయన అన్నారు. వసంత నవరాత్రులను పురస్కరించుకొని సనత్ నగర్ మోడల్ కాలనీలో సోమవారం నుంచి నిర్వహించనున్న తారకనామ సహిత తులసి పూజ, శ్రీ నామ రామాయణ పారాయణం' కార్యక్రమాన్ని పురస్కరించుకుని 'సనాతన ధర్మం– భావితరాల భవిష్యత్తు' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ప్రతి కుటుంబంలో పెద్దలు నైతిక విలువలు, సనాతన ధర్మ విధానాలకు కట్టుబడి ఉంటే పిల్లలు కూడా వారిని అనుసరిస్తారన్నారు. సంప్రదాయ బద్ధమైన జీవన విధానాన్ని అనుబర్చుకునే విధంగా తమ పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులది కీలకపాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ కాలనీ కార్యదర్శి దండా బుచ్చిబాబు, ఉపాధ్యక్షులు జేఎస్టి సాయి, సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కిన్నెర - శ్రీవిశ్వావసు నామ ఉగాది పురస్కారాలు

రవీంద్రభారతి : కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్, కిన్నెర కల్చరల్, ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో పలువురు ప్రముఖులకు కిన్నెర –శ్రీవిశ్వావసు నామ ఉగాది పురస్కారాలు అందజేశారు. వక్తలుగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి , ఆంధ్ర ప్రదేశ్ పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం(ఐఏఎస్.రి), భోగరాజుమూర్తి విచ్చేశారు. గవర్నర్ మాట్లాడుతూ.. తెలుగు ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే పండగ ఉగాది అని చెప్పారు. కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ వారు ఉగాది పురస్కారాలను బహుకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ వ్యవస్థాపక కార్యదర్శి ముద్దాళి రఘురాం పాల్గొన్నారు.

జామియా మసీదులో ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

భక్తి, శ్రద్ధలతో రంజాన్

మూడవ వార్డు మైనార్టీ నాయకుడు హరున్ నివాసంలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్

బీఆర్ఎస్ నేత మహమ్మద్ ఖదీర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

బోయిగూడలో సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

బేగంపేట్ మార్చి 31: ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ రంజాన్ అని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం రంజాన్ సందర్భంగా రాంగోపాల్ పేట డివిజన్‌లోని జామియా మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే తలసాని పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కిశోర్ కుమా ర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

మారేడ్ పల్లి : రంజాన్‌ను పురస్కరిం చుకుని కంటోన్మెంట్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో రాష్ట్ర బేవరేజెస్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ లోని ఆయా ప్రాంతాలలో ముస్లింలు కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మూడవ వార్డు లోని మైనార్టీ నాయకుడు హరుణ్ నివాసంలో జరిగిన రంజాన్ వేడుకల్లో గజ్జెల నాగేశ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని పండగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతోపాటు కానుకలను అందజేసిందని అన్నారు.

బన్సీలాల్‌పేట్ : 'ఈద్ ఉల్ ఫితర్' (రంజాన్) సందర్భంగా సోమవారం న్యూబోయిగూడలోని మసీద్–ఏ–ఖూబా అధ్యక్షుడు జిలానీ సాహెబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇస్లామియా పాఠశాల మైదానంలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు కే లక్ష్మిపతి, నాగభూశణం, కుశాల్, సురేశ్, ప్రేమ్‌కుమార్ తదితరులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ముషీరాబాద్ : రంజాన్ పర్వదిన వేడుకలు సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి.

మాజీ హోం మంత్రి మహమ్మద్‌అలీని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి

హమ్మదుల్లా భక్తి యారికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఎన్. శ్రీనివాసరావు

భోలక్ పూర్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నేత నాగేశ్ ముదిరాజ్

పలు ముస్లింలు ఒకరినొకరు కలుసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వివిధ రాజకీయ పార్టీల నేతలు ముస్లింకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నేత ఎం.ఎన్.శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ముఠా జయసింహ వేరువేరుగా ముస్లింలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉస్మానియా యూనివర్సిటీ : రంజాన్ పండుగను పురస్కరించుకొని తార్నా క, బుద్ధ నగర్ డివిజన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తార్నాక డివిజన్లోని ముస్లింలకు బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆలకుంట హరి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఖాజా, యాకూబ్, నిజాం, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కవాడిగూడ : భోలక్‌పూర్‌లో రంజాన్ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. భోలక్ పూర్‌లోని బడీమసీదులో ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడులు ఎం.ఎన్.శ్రీనివాసరావు, నాగేష్‌ముదిరాజ్, ఎడ్ల హరిబాబు యాదవ్, అక్లాక్ హుస్సేన్, సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పావల్లి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ కార్పరేటర్లు అఖీల్ అహ్మద్, వాజిద్ హుస్సేన్‌తదితరులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పావల్లి పర్యవేక్షణలో ముషీరాబాద్ సీఐ రాంబాబు, ఎస్ఐ లక్ష్మీనారాయణ, ట్రాఫిక్ సీఐ వీరేష్‌ల ఆధ్వర్యంలో బడీమసీదు వద్ద బందోబస్తు నిర్వహించారు.

చిక్కడపల్లి : మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని సబర్మతి నగర్‌లో జరిగిన రంజాన్ కార్యక్రమంలో ముఠా జయసింహ పాల్గొన్నవారు . ఈ సందర్భంగా ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముఠా నరేశ్, ఎండీ గౌస్, ఎండీ జాంగిర్, ఎండి నజీర్, గడ్డమీద శ్రీనివాస్, పి రాజ్‌కుమార్ , కుమారస్వామి, రచ్చ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆలకుంట హరి

ముస్లిం బాలునితో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

రైలు ఢీ కొని వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, మార్చి 31: రైలు ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం.. సికింద్రాబాద్ జేమ్స్ స్ట్రీట్ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి (35) పట్టాలు దాటుతుండగా వచ్చిన రైలు ఢీ కొట్టడడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఒంటిపై నలుపు రంగు చొక్కా, క్రీమ్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతుడి వివరాలకు సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

బాలిక అదృశ్యం

బొల్లారం, మార్చి 31: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ బాలిక అదృశ్యమైన ఘటన బోయినపల్లి పోలీస్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయిన్పల్లి ప్రాంతానికి చెందిన జాకీర్ హుస్సేన్, నూర్బాను ఖజీ దంపతులు. వీరికి బాలిక. ఈ నెల 30న ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి సోమవారం తల్లి నూర్బాను ఖజీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కుత్బుల్లాపూర్, మార్చి 31: రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు ఢీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం జార్ఖండ్‌కు చెందిన మహేంద్ర చౌదరి (34) కొన్ని నెలల కిందట నగరానికి వలస వచ్చి కొంపల్లి లోని గార్డెన్ హౌసింగ్ సొసైటీ కాలనీలో ఉంటున్నాడు. ఈ నెల మార్చి 30న మధ్యాహ్నం సమయంలో తన బంధువు లాలు చౌదరితో కలిసి సరుకులు తేవడానికి బయటకు వెళ్లి ఇంటికి వస్తున్న క్రమంలో కొంపల్లిలోని సినీ ప్లానెట్ ఎదురుగా జాతీయ రహదారి క్రాస్ చేస్తుండగా మేడ్చల్ నుంచి సుచిత్ర వైపునకు వెళ్తున్న కారు మహేంద్ర చౌదరిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట స్థావరంపై దాడులు

కుత్బుల్లాపూర్, మార్చి 31: పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. ఆదివారం రాత్రి దూలపల్లిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో 8 మంది ప్లేయింగ్ కార్డులు ఆడుతుండగా పట్టుబడ్డారు. వారి నుంచి రూ. 46,800 నగదు 8 ఫోన్లు సీజ్ చేసినట్లు తెలిపారు.